# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# ములుగు
# జయశంకర్ భూపాలపల్లి

గురువారం 23 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 23, 2023

MULUGU
JAYASHANKAR BHUPALPALLY

పేజీలు : 12
PAGES


## 3 గంటలు ఎట్ల సరిపోతది..
## 24 గంటల కరెంటు ఉండాల్సిందే..



ఏటూరునాగారం, నవంబర్ 22 : వ్యవసాయానికి మూడు గంటలు ఇస్తే ఎట్లా సరిపోతది. ఎకరం తడవాలంటే ఎంత సేపు అయితదో తెలుసా. కాంగ్రెసోళ్లకు వ్యవసాయంపై అవగాహన ఉన్నదా? 24 గంటల కరెంటు ఉండాల్సిందే.. మా కాడ 25 అడుగులకే జల పడుతది. నీళ్లు పుష్కలంగా ఉన్నయి. డ్రిప్‌తో వ్యవసాయం చేస్తున్నం. కరెంటు కూడా తక్కువగనే కాల్తాంది. 24 గంటలు కరెంటు ఉంటే రైతులు వ్యవసాయానికి ఎప్పుడైనా వాడుకోవచ్చు. రైతుకు తీరిక దొరుకుతది. మూడు గంటల కరెంటు ఇస్తే ఏం టైమ్ ఇస్తరో తెలియదు. తోట కాడ పడిగాపులు కాయాల్సి వస్తది. రైతును ఇబ్బంది పెట్టుడు తప్ప ఏమీ లేదు. వ్యవసాయానికి ఎంత కరెంటు అవసరం ఉంటదో తెలియకుండా మాట్లాడితే ఎలా? అదీగాక 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని రేవంత్‌రెడ్డి చెప్తున్నడు. తక్కువ లోతులో నీళ్లు పడే మాకాడ అవి పనిచేయవు. ఆ మోటర్లు వాడితే రైతులకు భారమే తప్పా.. లాభం ఉండదు. ట్రాన్స్‌ఫార్మర్ల కెపాసిటీ పెంచాల్సి వస్తది. ఇప్పుడున్నవి పనిచేయవు. ఇవన్నీ అయ్యే పనులేనా? రైతులను చిక్కుల్లో పెట్టద్దు. 24 గంటల ఉచిత కరెంటు ఇట్లనే ఉండనీయాలె.

- పానె రాంబాబు, మిర్చి రైతు, ఏటూరునాగారం



# పాత రోజులు వద్దేవద్దు

మూడు గంటల కరెంటుతో మూడు మడులు కూడా పారవు

ఇప్పుడే మంచిగ నడుస్తాంది

## 10హెచ్‌పీ మోటర్లు పెడితే నీళ్లు ఆగుతయా?

- అంత ధరపెట్టి ఎవరు కొనాలె?
- కాంగ్రెసోళ్లు సోయుండే మాట్లాడుతున్నరా?
- ధరణి తీసేస్తే మళ్ల గోసనే.. దళారుల వ్యవస్థ వస్తే ఆగమైతం
- తెగేసి చెబుతున్న కర్షకలోకం

- మధ్య పేజీలో

*'నాడు వచ్చీరాని కరెంటుతోని అరిగోస పడ్డం.. ఇప్పుడు 24గంటల కరెంటు తోటి రంది లేకుంట ఎవుసం చేస్తున్నం.. రాత్రి పూట పొలాలకాడికి పోయే బాధ తప్పింది. కాంగ్రెసోళ్లకు ఎవుసం తెలిసి మాట్లాడుతున్నరో.. తెల్వక మాట్లాడుతున్నరో.. మూడు గంటల కరెంటు తోని పొలాలకు నీళ్లెట్ల పారిస్తరో వాళ్లకే తెల్వాలె.. ఇప్పుడు వేలు, లక్షలున్న మోటర్లను తీసేసి వేలకు వేలు పెట్టి 10హెచ్‌పీ మోటర్లు కొనాల్నా? ఏన్నుంచి తేవాలె పైసలు? అంత పెద్ద మోటరు పెట్టి నీళ్లు గుంజుతె భూమిల ఊట ఉంటదా? సోయుండే మాట్లాడుతున్నరా వాళ్లు.. ధరణి తీసేస్తరట. ఎందుకు మళ్ల పాత దళారుల వ్యవస్థ తెచ్చి లొల్లులు కొట్లాటలకా?' అంటూ కర్షక లోకం మండిపడుతున్నది. పాత రోజులను మళ్లీ తాము కోరుకోవడం లేదని, ఇప్పుడు ప్రశాంతంగ బతుకుతున్న తమ జీవితాల్లో నిప్పులు పోయొద్దని తెగేసి చెబుతున్నది.*

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, నవంబర్ 22



ప్రచారంలో భాగంగా మొగుళ్లపల్లిలో యువతితో కరచాలనం చేస్తున్న భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి

## మీ దీవెనలు నాగజ్యోతికి ఉండాలి

- నిండు మనసుతో ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలి
- కెమెరా ముందు సీతక్క, కెమెరాల వెనుక సంచులక్క
- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి
- అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా
- ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

12లో



వెంకటాపూర్ రోడ్‌షోలో ఎమ్మెల్సీ పోచంపల్లి, ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి

## అభివృద్ధికి పట్టం కట్టండి

- కాంగ్రెస్ స్కీములను నమ్మి మోసపోవద్దు
- స్వార్థపూరిత నాయకులను ఓట్లతో తిప్పికొట్టాలి
- రైతులకు 24 గంటల కరెంటు ఇస్తున్నది బీఆర్‌ఎస్సే..
- భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి
- మొగుళ్లపల్లిలో ప్రజా ఆశీర్వాద యాత్ర
- బ్రహ్మరథం పట్టిన మండల ప్రజలు

12

## నన్ను అంతం చేసేందుకే కుట్ర



కాటారం మండలం చింతకానిలో మాట్లాడుతున్న మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

- వాస్తవ పరిస్థితులను ప్రజలు గమనించాలి
- ఓటుతో ఆశీర్వదిస్తే సేవకుడిగా ఉంటా..
- సీఎం కేసీఆర్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం
- మంథని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- కాటారం మండలం చింతకాని, అంకుసాపూర్‌లో ప్రచారం

12

## భద్రాచలం అభివృద్ధికి కృషిచేస్తా

- ఆదివాసీలకు అండగా ఉంటా..
- ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు
- చర్ల మండలంలోని మారుమూల గ్రామాల్లో ప్రచారం

12



చర్ల సాలిబజార్‌లో ఇంటింటి ప్రచారానికి వచ్చిన భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావుకు స్వాగతం పలుకుతున్న మహిళలు